తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
09 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :

స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్

# సత్తా చూపించాలి

◆ 18 నెలల కాంగ్రెసు పాలనలో 600 మంది రైతుల ఆత్మహత్యలు

◆ మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి





**అచ్చంపేట, ఆగష్టు 8 (జనం సాక్షి)**

అచ్చంపేట రాజకీయంగా జన్మనిచ్చిన కేసీఆర్‌కు, బిఆర్ఎస్ పార్టీకి కష్టకాలంలో అండగా నిలువాల్సిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీని వీడినా కార్యకర్తలంతా ఏకతాటిపై నిలబడి బిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్‌కు అండగా నిలబడి దేశ, రాష్ట్ర రాజకీయ విలువలలో మార్గదర్శంగా నిలిచారని, అట్టి కార్యకర్తలకు అన్ని వేళలా మేమంతా అండగా వుంటామని బిఆర్ఎస్ మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, పార్లమెంటు సభ్యులు ఆర్ఎస్ ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలు హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు అచ్చంపేట పట్టణంలోని బికే ఫ్యాలెస్‌లో నిర్వహించిన



నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశానికి హాజరైన మాట్లాడుతూ నాయకులు వస్తుంటారు, పోతుంటారు కాని పార్టీకి ఎప్పుడూ అండగా వుండేది కార్యకర్తలే అన్నారు. కార్యకర్తలు లేకుంటే మేము లేమని, అలాంటి కార్యకర్తల రాజకీయ భవిష్యత్తుతో విస్మరించడం దారుణమని, కార్యకర్తలు, నాయకులపై ద్వేషం పెంచుకున్న ఏకైక నాయకుడు ఎవరైనా వున్నారంటే అతను ఒక్క గువ్వల బాలరాజేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన స్వార్ధ ప్రయోజనాలు, ఆస్తుల పరిరక్షణకై గువ్వల బాలరాజు పార్టీని వీడిన కార్యకర్తలంతా చూపిన ఐక్యత భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడే వారికి హెచ్చరికలాంటిదని, కార్యకర్తలను విస్మరించిన ఏ నాయకుడు బాగుపడ్డటు చరిత్రలో లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై పుట్టిన ఉద్యమ పార్టీ *మిగతా 10లో..*

# మహిళల భద్రతకు సఖి కేంద్రాల సేవలు కీలకం

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 8 (జనంసాక్షి)**

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా అన్నారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి సఖి కోఆర్డినేటర్ సునీతను అడిగి తెలుసుకున్నారు. జూలై చివరి నాటికి 2343 కేసులు నమోదు చేశామని, 19 కేసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, 16 కేసులు విచారణ దశలో ఉన్నాయని సఖి కోఆర్డినేటర్ సునిత కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలు వివిధ రకాల వేధింపులు, హింసల కు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థుల్లో, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని, వైద్య, న్యాయ, మానసిక, తాత్కాలిక ఆశ్రయం అందించేందుకు సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తోంది. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు ఈ కేంద్రం ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది అని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి



చేస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సఖికేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సఖి కేంద్రాన్ని పరిశుభ్ర వాతావరణంలో అన్ని వసతులతో కొనసాగిస్తున్న సిబ్బందిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించారు. జిల్లా కలెక్టర్ వెంకట జిల్లా బాలల సంరక్షణ చైర్మన్ లక్ష్మణ్ రావు, సఖి కోఆర్డినేటర్ సునీత,సఖి సెంటర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఆత్మీయ బంధానికి రక్షా!

◆ అన్నా చెల్లెళ్ల అనురాగ బంధమే రక్షాబంధన్ ◆ నేడు జిల్లావ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 8 (జనం సాక్షి)**

సోదరి తన సోదరుడికి విజయం చేకూర్చాలని రాఖీకడుతుంది – రాఖీకట్టిన సోదరికి జీవితాంతం రక్షగా ఉంటానని సోదరుడు బావించే పండుగ రాఖీ పండుగ. అన్నా చెల్లెళ్లు అనురాగ బంధానికి అంతులేని గౌరవం కల్పించే పండుగ రాఖీ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శనివారం రక్షా బంధన్ పండుగను వేడుకగా నిర్వహించనున్నారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయత, అనురాగాలు వారి వివాహాల అనంతరం కూడా కొనసాగేందుకు ఈ పండుగ తోడ్పడుతుంది. ప్రతి ఏదాది శ్రావణమాసం శుద్ధ పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారు. అన్నయ్య క్షేమంగా ఉండాలని, అమ్మలా లాలించి, నాన్నలా ఆదరించాలని కాంక్షిస్తూ సోదరి తన అన్నదమ్ములకు రక్ష కట్టి 'నా రక్షణ బాధ్యత నీదే అంటూ గుర్తు చేస్తారు. జీవితాంతం రక్షణగా నిలుస్తానని మాట ఇస్తూ సోదరుడు తన తోబుట్టువుకు శుభాకాంక్షలు, ఆశీస్సుల తోపాటు కానుకలు ఇచ్చి సంతోష పెట్టడం సంప్రదాయంగా వస్తోంది.

### ఆడపడుచు అంటే.. అమ్మ తర్వాత అమ్మ

ఆడపడుచు అంటే.. అమ్మ తర్వాత అమ్మ ఏ నట్టింటనైనా.. కూతురి మువ్వల శబ్దాలు ముద్దుగానే ఉంటాయి. కానీ ఓ ఇంటి కొమ్మకు ముద్ద మందారంగా పూసిన తనకు.. తోడుగా అన్నో తమ్ముడో మరో పువ్వుగా విరబూయాలి.. అప్పుడే వారి మమతలు, అలకలు ముద్దులొలికిస్తాయి.. అన్న మీద కోపంతో కాస్త అలిగినా.. చాడీలు చెప్పే చెల్లెళ్లను ప్రేమగా మందలించినా.. మళ్లీ తర్వాత కలిసి ఉండటం అన్నాచెల్లెళ్లకే చెల్లుతుంది. అందుకే అన్నా చెల్లెల



అనుబంధం.. జన్మ జన్మల సంబంధం, అక్కా తమ్ముళ్ల మధ్య అనుబంధాలకు గుర్తుగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతూనే ఉంది. తోబుట్టువు క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అన్నదమ్ములకు అక్కాచెల్లెలు వేసి ముడి రాఖీ. ఈ పండుగను ప్రతి ఏడాదీ శ్రావణ మాసంలో జరుపుకుంటారు. రక్షా బంధన్ సందర్భంగా అనురాగానికి ప్రతీకగా నిలిచే కొందరి ఆప్యాయతలు, ప్రేమానుగారాల గురించి జనం సాక్షి ప్రత్యేక కథనం.

### అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తోంది. రాఖీ పండుగ వచ్చిందంటే తోబుట్టువుల్లో ఎంతో సంతోషం అన్నో, తమ్ముడో ఉన్న అక్కాచెల్లెళ్లకు ఆరోజంతా సంబరమే. మనసు నిండా పొంగిపొరలే



ఆత్మీయత, అనుబందాలకు సోదరుని చేతికి 'రక్ష' కట్టి, శభాకాంక్షలు అందజే స్తేనే సోదరమణులకు సంతృప్తి. నాగరికత మాటున రోజురోజుకు సమాజంలో మానవీయ, నైతిక విలువలు మృగ్యమవుతు న్నాయి. రాఖీ



పండుగ ఈ లోపాన్ని సరి చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రక్షా బంధనం ద్వారా విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు తమ మధ్య సోదరభావం పెంచుకునేందుకు సమా జంలో నైతిక విలువలు పెంచేందుకు ఈ పండుగ దోహదం చేస్తోంది.

### రాఖీ పండుగను ప్రోత్సహించాలి

ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సాటి విద్యార్థినిలపై అత్యాచారాలు పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో ఇలాంటి పండుగను విద్యాలయాల్లో కూడా ఘనంగా గా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా హైస్కూళ్లు, జూనియర్ కళాశాలలతోపాటు డిగ్రీ, ఇతర ప్రొఫెషనర్ కోర్సుల కళాశాలల యాజమా న్యాలు ఈ పండుగను ప్రోత్సహించి విద్యార్థుల మధ్య సోదరభావం, సామరస్యం పెంచేందుకు, సమాజంలో నైతిక విలువలు పెంచేందుకు అవకాశం ఉయింది.

### బ్రహ్మకుమారీల ఆధ్యాత్మిక విశిష్టతగల పండుగ

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (ఓం శాంతి) సభ్యులు రాఖీ పండుగను ఆధ్యాత్మిక విశిష్టతగల పండుగగా నిర్వహిస్తారు. తమ కార్యాల యాల్లో ఆరోజున ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ముందస్తుగా మీడియా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రముఖులు, పలు ఇతర రంగాల ముఖ్యులకు పండుగ రోజున రాఖీలు కట్టి సీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతారు.

# పేట ప్రజల కలలను సాకారం చేసిందే ఎస్.రాజేందర్ రెడ్డి

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సగర్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో 30 ఏళ్లుగా అధికారంలో ఉండి అభివృద్ధి విషయంలో నారాయణపేట ప్రజలకు కలలను కల్పిస్తూ పబ్బం గడుపుతూ వస్తే కేవలం పదేళ్ల ఎస్.రాజేందర్ రెడ్డి పాలనలో కాంగ్రెస్ పార్టీ కల్పిస్తూ వస్తున్న కలలను ఆచరణలో సాకారం చేసి చూపించిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి కే దక్కుతుందనే విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకో వాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపేట ప్రజలకు ఊరిస్తూ వచ్చిన నారాయణపేట ప్రధాన రోడ్డు వెడల్పు, సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల ప్రభుత్వ పరం చేయడం మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డికే సాధ్యమైందని అన్నారు. నారాయణపేటను జిల్లా చేస్తానని తొడగొట్టి చెప్పి జిల్లా చేసి చూపించడం జరిగిందని, నారాయణపేటలో రోడ్డు వెడల్పు చేస్తానని చెప్పి 30 ఏళ్ల నుంచి కానీ రోడ్డు వెడల్పు చేసి చూపిందం జరిగిందన్నారు. నారాయణపేటకు సాగునీరు తీసుకువస్తానని తొడగొట్టి చెప్పి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేయించడం జరిగిందన్నారు.మరో పది శాతం పనులు పూర్తయి ఉంటే ఈపాటికె నారాయణ పేటకు సాగునీరు అంది ఉండేవని, అంతలోనే ఎన్నికలు రావడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎక్కడ పది శాతం మిగిలిన పనులు పూర్తి చేస్తే బిఆర్ఎస్ పార్టీకి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో కావాలనే అన్ని అనుమతులు ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తూ వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన స్థాయిని మరిచి మాట్లాడడం సమంజసం కాదని హితవు పలికారు. ఈ విషయంలో బిఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.



## నూతన అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 8 (జనంసాక్షి):** నూతన అంగన్వాడి కేంద్రానికి ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్ రెడ్డి భూమి పూజ భూమిపూజ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం సూర్య నాయక్ తండాలో నూతనంగా మంజూరు అయిన అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించిన కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వెంకట్రామ్ రెడ్డి,కిషన్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పండుగ సాయన్న త్యాగం మరువలేనిది



**మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)**
పండుగ సాయన్న త్యాగం మరువలేనిదని మహాత్మ జ్యోతిరావు పూలే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలో స్థానిక ఐబి దగ్గర పండుగ సాయన్న 166వ జయంతి మక్తల్ మండల అధ్యక్షుడు రామన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ భారత స్వతంత్రోద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. వారి త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయు కనుక వారి త్యాగాలను సదా మదిలో ఉంచుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఈ సందిగ్ధ వాతావరణం తొలగించి రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామన్ గౌడ్, కాట్రపల్లి మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, గుంతలు ఆంజనేయులు, పోలపోల ఆనంద్, రహమత్, కురువ ఆంజనేయులు, నజీర్, వాకిటి శ్రీనివాసులు, వీరేష్, టింగిలి నరేష్, మంగలి రవికుమార్ పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్యే రమణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నందునామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించిన డబుల్ షూటర్ కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకట రమ ణారెడ్డిని శుక్రవారం నారాయ ణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందునామాజీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఒక కేసు విషయంలో కామారెడ్డికి వెళ్లిన నందునా మాజీ ఎమ్మెల్యే వెంకట రమ ణారెడ్డి నివాసానికి వెళ్లి కలుసుకున్నారు. పార్టీ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు.



## ఇచ్చిన హామీలు మరిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరుబాట**

**సిపిఐ మండల కార్యదర్శి దార దాసు**

**ఊర్కొండ ఆగస్టు 8, (జనం సాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావలని సిపిఐ ఊరుకొండ మండల కార్యదర్శి దార దాసు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దార దాసు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాడాకి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. మండల సమగ్ర అభివృద్ధి కోసం త్వరలో మండలంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో అవసరాలకు అనుగుణంగా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారిపై ప్రయాణికుల ఇబ్బందుల దృశ్య బస్ స్టేషన్ నిర్మించాలని ఆయన కోరారు. సైదులు,ప్రకాష్, పురుషోత్తం, రాజు, గెలవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనలు కేవలం అందరిలో సోదరిమని అనే భావన లేకపోవడం వలనే స్త్రీలపై అత్యా చారాలు, మానభంగాలు అవుతున్నాయి. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను విదేశీయులు పాటిస్తున్నారు. మనం కూడా మన సంస్కృతి మరువరాదు ఇలాంటి వాటికి భారతదేశంలో చోటు చేసుకోకుండా ఉండాలంటే మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ మంచిమార్గంలో, సోదర సోదరీ మనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల అధ్యక్షురాలు ఇందు, కార్యదర్శి కిషోర్, ఆనంద్, ఆకాష్, అభి, అనిల్, శ్రీధర్, నరేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



**- వంగ రాజేశ్వర్ రెడ్డి**

**నంగునూర్, ఆగస్టు 8 (జనం సాక్షి)**
ప్రతిఒక్కరూ ఆరోగ్యానికి మేలు చేసే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, యువత సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలోని వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ యాంత్రిక వ్యవసాయం ఎక్కువగా రసాయనిక మందులపై ఆధారపడుతోంది. ఇది మన ఆరోగ్యానికి హానికరం. గత నాలుగు సంవత్సరాలుగా మేము భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నాం.

అధికంగా పురుగు మందులు వాడటంవల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలు పెరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరం" అని తెలిపారు. రసాయన క్రిమిసంహారకాల వినియోగం ద్వారా పర్యావరణం రైతు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటున్న నేపథ్యం లో ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్గానిక్ వ్యవసాయం ఉపయోగపడుతుంది అని తెలిపారు." రైతు అనుభవాలు తెలుసుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఆయన తమ పొలాన్ని శిక్షణ కేంద్రంగా ఉపయోగించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆర్గానిక్ వ్యవసాయం పై ప్రజల్లో అవగాహన పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ రీసెర్చ్ పల్లవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు జిల్లా వ్యవసాయ విస్తరణ కేంద్రం, తోర్నాల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా భీమ్ చందర్ గౌడ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా భీం చందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సురేఖ రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గణేశ ఉత్సవ కమిటీని ఎన్నుకొని ప్రకటించారు. అధ్యక్షులుగా భీమ్ చందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆశప్ప, ఉషనప్ప, చెన్నారెడ్డి, సైదప్ప, విద్యాధర్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శిగా మిర్చి వెంకటయ్య, కార్యదర్శులుగా టక్ చందు, రాఘవేంద్ర, రాజేష్, విజయ్, కిరణ్ లతో పాటు కోశాధికారి రఘు మరికొంత మంది సభ్యులతో గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. రాబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి, గణేష్ ఉత్సవాలను గతంలో కంటే రెట్టింపుగా హిందూ బంధువులం అందరం కలిసి నిర్వహిద్దామని తెలిపారు.



విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షులు మురళీ భట్టడ్, కార్యదర్శి కడుదాస్ ప్రవీణ్ కుమార్, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ వడ్ల శ్రావణ్ కుమార్ ,బజరంగ్ దళ్ నగర అధ్యక్షుడు నీరటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు

## డీఎస్పీ నల్లపు లింగయ్య



మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)
గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని డీఎస్పీ నల్లపు లింగయ్య ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. శుక్రవారం రోజు ఉట్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ ఉట్కూరు మండల పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, విద్యార్థులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన, ఉత్సవాలను సాంప్రదాయంగా నిర్వహించుకోవడానికి డీజే లను నిషేధిస్తున్నట్టు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డీఎస్పీ తెలిపారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా, ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తు డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే సీజ్ చేసి మండపం యొక్క ఆర్గనైజర్స్‌పై కేసు నమోదు చేసి, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. ఉత్సవాలలో డీజేలకు బదులుగా చిన్న సౌండ్ బాక్సులను, షేర్ బ్యాండ్, సన్నాయి, కోలాటం, చెక్కభజన మొదలైన నృత్య ప్రదర్శనలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించు కోవాలని సూచించారు. పండుగలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే విధంగా ప్రజలు ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ యువతకు దిశ నిర్దేశం చేయాలని అలాగే జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని, రాష్ట్రంలో నారాయణపేట జిల్లాకు, ఉట్కూరు మండలానికి మంచి పేరు తీసుకురావా లని డిఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ రమేష్, ఉత్సవ కమిటీ పెద్దలు భాస్కర్, సూర్య ప్రకాష్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గౌతమ్, శెట్టి రమేష్, శివ ప్రసాద్ రెడ్డి, గ్రామల యువకులు, గణేష్ ఉత్సవ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు

అచ్చంపేట ఆగస్టు 8 (జనం సాక్షి) : మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు సేవా కేంద్రాలలో యూరియా అమ్మకాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు, సిబ్బందికి తగు సూచనలు అందించారు. యూరియా ఎరువు వినియోగంలో మితిమీరిన వాడకం పంటలకు మరియు నేలకు దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపుతుందని, అందువల్ల అవసరానికి మించి యూరియా వాడకూడదని సూచించారు. పంటల అవసరానికి అనుగుణంగా సమతుల్య ఎరువుల వాడకం ద్వారా నేల ఉరుకుతనం కాపాడవచ్చని వివరించారు. యూరియా అమ్మకాల సమయంలో భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా తమ పట్టా పుస్తకం పట్టాదార్ పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని సమర్పించాలి అని ఆదేశించారు. ఇది అర్హులైన రైతులకు మాత్రమే ఎరువు అందించడానికి మరియు అక్రమ విక్రయాలను నివారించడానికి ముఖ్యమైన చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ విద్యానికేతన్‌లో రక్షాబంధన్




మాగనూర్(జనం సాక్షి): విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమార్చన, రక్షాబంధన్ వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామివారికి కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతు హిందూ ధర్మంలోని అతి పవిత్రమైన ప్రధానమైన స్త్రీకి ప్రథమ స్థానం ఇవ్వడం జరిగిందన్నారు. మన యొక్క ఆది దేవతలు కూడా స్త్రీలకు సగభాగం ఇచ్చి మన ధర్మంలో స్త్రీల కీర్తి ప్రతిష్టలకు మొట్ట మొదటి స్థానం కల్పించడం జరిగిందన్నారు. అనం తరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించి నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమిద్దరం ఈ ధర్మానికి దేశానికి రక్ష అనుకుంటూ ప్రతిజ్ఞా చేశారు. అలాగే శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థినిలకు మీరు మీ తల్లిదండ్రులను అలాగే అధ్యాప కులను గౌరవించాలని మీ జీవితంలో ఉన్నత స్థాయిలోకి వెళ్లేందుకు మీరు వారు ఇచ్చు సందేశాలను జాగ్రత్తగా గ్రహించి మీ ఉన్న తికి తోడ్పాటు అందిస్తు న్నటువంటి తల్లిదండ్రులను అధ్యాపకులను గౌరవించాలన్నారు. ఈకార్యక్రమంలో మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కృష్ణయ్య, బజరంగ్ దళ్ జిల్లా సహా సంయోజక్ పసుపుల భీమేష్, శ్రీ ప్రతిభ విద్యానికేతన్ ఉపాధ్యాయ బృందం వెన్నెల, సంధ్య, స్వర్ణ, హనుమంతు, బజరంగ్ దళ్ ప్రకండ సంయో జక్ రాహుల్, మూర్తి, అనిల్, దేవేంద్రప్ప పూజారి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో వరలక్ష్మి వ్రతం



చేర్యాల (జనంసాక్షి) ఆగష్టు 08 :
చేర్యాల మండలంలోని వీరన్న పేట అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్ తేలు అరుణ సమక్షంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని గ్రామంలోని మహిళలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించి, వాయనాలను పంచుకున్నారు. అంగన్వాడిలో చదువుతున్న పిల్లలందరూ ప్రకృతి ప్రసాదించిన పూలతో రాఖీ పండుగను నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో పాడిగేద మృతి

- బాలుడికి తప్పిన పెను ప్రమాదం



న్యాల్ కల్, ఆగస్టు 08, (జనం సాక్షి) : విద్యుత్ ప్రమాదంతో పాడిగేద మృతి చెందగా.. ఓ బాలుడికి పెను ప్రమాదం తప్పిన సంఘటన మండలంలోని ఖలీల్ పూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. బాధిత పాడిరైతు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన పాడిరైతు మల్లప్ప తన కుమారుడు మహేష్ తో కలిసి 5 పాడి గేదెలను ఖలీల్ పూర్ గ్రామ శివారు, శ్రీ సిద్ది వినాయక క్షేత్రం ప్రధాన ముఖద్వారం ఆవరణ సమీపంలో గేదెలను మేపుతుండగా.. సమీపాన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు చెందిన ఎర్తింగ్ విద్యుత్ తీగలను ఓ పాడిగేదె తాకడంతో విద్యుత్ ప్రమాదం చోటు చేసుకుంది. సమీపంలోనే ఉన్న బాలుడు మహేష్ కు త్రుటిలో ప్రమాదం తప్పింది. దాదాపు రూ:80 /90 వేల విలువగల పాడిగేద మృతి చెందడంతో బాధిత రైతు మల్లప్ప స్థానిక రెవెన్యూ, విద్యుత్, పశు వైద్యాధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ ప్రమాదంతో గేద మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పశు వైద్య సిబ్బంది సంఘటన స్థలం వద్దకు చేరుకొని పరిశీలించారు. బాధిత రైతు సంఘటన వివరాలను స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావుకు సమాచారం ఇచ్చారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై 12 విద్యాసంస్థల బంద్

- మద్దూరు మండల జేఏసీ నాయకుడు గడిపే రవి
- విద్యాసంస్థల్లో జేఏసీ నాయకుల విస్తృత ప్రచారం



చేర్యాల/ మద్దూర్ ఆగస్టు 08 (జనంసాక్షి) :
చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 12న ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలకు జేఏసీ బందుకు తలపెట్టినట్లు స్థానిక చేసిన నాయకులు గడిపే రవి భాను తెలిపారు. మండలంలోని నర్సాయిపల్లి గ్రామ విద్యా సంస్థలను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా తాలూకాగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి ఈ ప్రాంతాన్ని అశాస్త్రీయంగా మూడు ముక్కలు చేసి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. 2026లోపు డివి జన్ సాధించుకుంటే నియోజకర్గాల డెలిమిటేషన్ లో భాగంగా నియోజ కవర్గాన్ని సాధించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ చేర్యాల ప్రాంతంపై దృష్టి సారించి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే విద్యాసంస్థల బందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

# నేడు జిల్లాలోకి రెజాంగ్ లా కలశ యాత్ర ప్రవేశం

- యాత్రకు పెద్ద ఎత్తున యాదవులు హాజరుకావాలని వినతి

మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)
అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన రెజాంగ్ లా కలశ యాత్ర నేటి సాయంత్రం నారాయణ పేట జిల్లాలోకి ప్రవేశిస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ రఘువీర్ యాదవ్ తెలిపారు. మక్తల్ పట్టణం లోని ఐబీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం ఉదయం నారాయణ పేట పట్టణంలో పెద్ద ఎత్తున యాదవ సోదరుల ఆధ్వర్యంలో పాదయాత్ర ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యాదవ బంధువులందరూ హాజరై ట్రెంగ్లా కలశయాత్రను దిగ్విజయం చేయాలని కోరారు. భారత సైన్యంలో అహిర్ రెజిమెంటును ఏర్పాటు చేయాలని కోరుతూ రిజాంగ్ లా కలశ యాత్ర చేపట్టిందని సూచించారు. 1962లో లడక్ ప్రాంతంలోని రెజాంగ్ లా వద్ద చైనా సైన్యం అక్రమంగా చొరబడిందని, అయితే ఆ ప్రాంతంలో ఉన్న అహీర్ రెజిమెంట్ సైనికు లు (యాదవులు)... కేవలం 114 మంది మాత్రమే ఉండగా 1000 మంది పైగా చైనా సైనికులను అడ్డుకొని భారత భూభాగాన్ని ఆక్రమించుకుండా కాపాడి వీర మరణం పొందారని తెలిపారు. ఆ సైనికుల త్యాగాలకు గుర్తుగా భారత ప్రభుత్వం అక్కడ ఒక జ్ఞాపికను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. సైన్యంలో అహిర్ రెజిమెంట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన రెజాంగ్ లా కలశ యాత్ర.. బీహార్ నుంచి మొదలుకొని మధ్యప్రదేశ్ ఝార్ఖండ్, ఒరిస్సా, ఏపీ, కేరళ, తమిళనాడు, కర్ణాటక లోని గురుమిట్కల్ మీదుగా శనివారం సాయంత్రం తెలంగాణ సరిహద్దు నారాయణపేట జిల్లాలోకి ప్రవేశిస్తుం దని తిరిగి ఇతర రాష్ట్రాలను కలుపుకుంటూ నవంబర్ 18న ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో యాత్ర ముగుస్తుందని తెలిపారు. పెద్ద ఎత్తున యాదవులందరూ ఆదివారం ఉదయం నారాయణపేటలో జరిగే యాత్రకు తరలివచ్చి విజ యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పంచ లింగాల నగేష్ యాదవ్, జిల్లా కన్వీనర్ వనయకుంట నరసింహ యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు రాములు, మండల అధ్యక్షుడు కురుమన్న యాదవ్ తిరుమలాపూర్, మండల ప్రధాన కార్యదర్శి లింగం యాదవ్ పంచ లింగాల, మండల యూత్ అధ్యక్షుడు రవి యాదవ్ వనయకుంట, మండల కార్యదర్శి లక్ష్మీపతి పంచలింగాల, మండల ఉపాధ్యక్షుడు భీమేష్ యాదవ్, మండల యువత ఉపాధ్యక్షుడు రఘువీర్ యాదవ్, సభ్యులు రంగప్ప, గోపి, గోవింద్, వై. నరసింహ, బి. నరసింహ, యాదవ సభ్యులు పాల్గొన్నారు.





## వాసవీ ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు

**- 108 చీరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ**

**మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 రకాల చీరలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకము, అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహానికి 8 రకాల అమ్మవారులతో అలంకరణ చేసి, లలిత సహస్రనామాలతో కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ, పల్లకి సేవ, రథోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త మీరాబాయి, మహిళ సంఘము అధ్యక్షురాలు మనసాని సరళ, సెక్రటరీ లంకాల సుజాత, కోశాధికారి శెట్టి శిరీష, బోరిశెట్టి పద్మ,కట్ట ఉషారాణి, అగ్గర్ రేఖ, కల్వల ప్రసన్న, సృజన,కిర్తి, నిర్మల, ప్రత్యూష, లంకాల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి వేషాధారణలో చిన్నారులు



**నారాయణపేట ఆగస్ట్ 8(జనం సాక్షి):** పట్టణంలోని శ్రీ హంసవాహిని పాఠశాలలో శ్రావణమాస పౌర్ణిమ ముందు శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పలువురు మహిళ ఉపాధ్యాయులు, పోషకులు వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అష్టలక్ష్మి వేషాధారణతో అలరించారు. సరస్వతీ దేవిగా కల్పన, ధైర్యలక్ష్మిగా నందిని, గజలక్ష్మిగా రేణమ్మ, విజయలక్ష్మి గా అనురాధ, సంతానలక్ష్మిగా శిరీష, ధాన్యలక్ష్మిగా నవిత, జయలక్ష్మి గా త్రివేణి, ధనలక్ష్మి గా జానకి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయా దేవతామూర్తులకు సంబంధించి ప్రత్యేకతలను వివరిం చారు. అనంతరం విద్యార్థులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల, విజయ, షమీనా, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

**వైభవం గా వరలక్ష్మి వ్రతాలు**

**శివ్వంపేట ఆగస్ట్ 8 జనంసాక్షి:** శ్రావణమాసం వరలక్ష్మీ వ్రత పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేటలో ప్రజలందరూ శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న అమ్మవారి దేవాలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే శివ్వంపేటలోని సంతోషిమాత దేవాలయంలో మహిళలు అమ్మవారి నీ దర్శించుకొని వివిధ రకాల పండ్లు, పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, ఒడిబియ్యం పోసి పూజలు చేశారు. అతర్వాత మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమ, గందాలతో వాయినాలు ఇచ్చి, పుచ్చుకున్నారు. వారలివమ్మా తల్లి అంటూ వరలక్ష్మి మాత కు నోములు నోసీ వారి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శాస్త్రుల దేవాదత్తు శర్మ, శ్రీ హర్షశర్మ లతో పాటు మహిళలు ఉన్నారు.



# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం









**మక్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమము నిర్వహించారు. శ్రావణ మాస సందర్భంగా 30 మంది మహిళా మాతాజీలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత ఆచరణ తో అమ్మవారిని ఆరాధించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రభుత్వ ఉపాధ్యాయులు వీణ మాట్లాడుతూ భగవంతుని అనుగ్రహము వలన మాత్రమే ఇలాంటి సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనమంతా మన కుటుంబం మన గ్రామం రాష్ట్రం దేశం విశ్వ సంక్షేమాన్ని కోరుకునే విధంగా ఆ దేవుని ప్రార్థిస్తున్నామని అన్నారు. ప్రపంచ శాంతిని కోరే ఏకైక ధర్మ హిందూ ధర్మమని మన ధర్మానికి సంబంధించిన ఇతిహాస గ్రంథాలు రామాయణం మహాభారతం ఉపనిషత్తుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ తర్వాతి తరానికి అందించాలని విజ్ఞప్తి చేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు దూరమైనటువంటి మహిళల ద్వారానే ఎన్నో దురాచారాలు సమాజంలో ప్రబలుతున్నాయని వాటన్నిటిని అరికట్టే విధంగా ప్రతి ఇంట్లోని తల్లి అత్త సోదరి ప్రయత్నం చేయాలని కోరారు. శ్రీ సరస్వతీ శిశు మందిరాలు కేవలం పాఠశాలలుగా కాకుండా సామాజిక కేంద్రాలుగా సమాజంలో మార్పు తెచ్చే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతో అభినందనీయమని అన్నారు. విద్య అంటే కేవలం మార్కులే కాకుండా విలువలతో కూడి సమాజంలో ఒక మార్పును తెచ్చే గొప్ప లక్ష్యంతో పని చేస్తున్న శిశు మందిరాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. వరలక్ష్మీ కార్యక్రమ అనంతరం రక్షా బంధన్ వేడుకలు నిర్వహించుకుని విద్యార్థులు ఆచార్యులు తల్లిదండ్రులు రక్షలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు రఘు ప్రసన్న భట్, కొండా విజయకుమార్, రవీందర్, మల్లినాథ్, పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.







**అమ్మ వారికి సారె చీర ఒడిబియ్యం**

**కల్వకుర్తి ఆగస్ట్ 08(జనం సాక్షి)**
కల్వకుర్తి వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసంలో భాగంగా శుక్రవారం ఊరేగింపుతో జై వాసవి నినాదాలతో సరే చీర, అమ్మవారికి వొడిబియ్యం కార్యక్రమం ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు హాజరై ఇంటర్నేషనల్ గొప్పతనం గురించి మాట్లాడారు. ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ప్రతి క్లబ్‌కు చీరలు పంపించారు. ఈ కార్యక్రమా నికి ప్రెసిడెంట్స్ బాదం ధనలక్ష్మి రాఘవేందర్, సెక్రటరీ నీల ప్రవంతి,కోటీశ్వర్, ట్రెజరర్స్ మచి పెద్ది కల్పన, రవి కుమార్, మండల్ ప్రెసిడెం ట్ గంధం ప్రసాద్, ప్రెసిడెంట్ వాస శేఖర్, చిగుళ్ళ పల్లి శ్రీధర్,యన్మంగండ్ల రవి, కల్వ ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు సంబు తరుణ్, మహిళా అధ్యక్షులు మౌనిక, వాసవి యన్స్ వనితలు పాల్గొన్నారు.

**శక్తి పీఠంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
నారాయణపేట శక్తి పీఠంలో శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానంలో అత్యంత వైభవంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ పర్యవేక్షణలో వ్రత కార్యక్రమం జరిగింది. వరలక్ష్మి వ్రతాన్ని కృష్ణ యజుర్వేద స్మార్త పండితులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ చేతుల మీదుగా వేద మంత్రాలతో వరలక్ష్మి పూజ అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం వరలక్ష్మి పూజకు విచ్చేసిన మహిళా భక్తులందరికీ అమ్మవారి అన్నప్రసాధం అందజేశారు.

**శ్రీ బంగారు మైసమ్మ నమోస్తుతే..**


**శ్రీ బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు..**

**జడ్చర్ల, ఆగస్టు 8 (జనంసాక్షి):**
శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు మహిళలు అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, చేశారు. తీరొక్క నైవేద్యాలు సమర్పించి మొక్కులు సమర్పించారు. కుటుంబమంతా సుఖసంతోషాలతో ఉండి సౌభాగ్యాలు క లగాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో



దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, గుండు చంద్రశేఖర్, నాగరాజు, యాదగిరి భక్తులు, మహిళా భక్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు:**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మహిళలు వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించుకున్నారు. లక్ష్మీ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిమను బంగారు ఆభరణాలు, నగదు, రంగు రంగుల పూలతో సుందరంగా అలంకరించి, లక్ష్మీదేవికి ప్రత్యేక నైవేద్యాలు పులిహొర, పూర్ణం, శనిగలు తయారు చేసి సమర్పించారు. పూజల అనంతరం మహిళలందరూ ఒకరికొకరు పసుపు, కుంకుమ, తాంబూలం వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. మహిళలకు, చిన్నారులకు నూతన వస్త్రాలు, గాజులు, పూలను అందజేశారు. పట్టణంలోని పలు దేవాలయాల్లో ఉన్న అమ్మవార్లకు విశేష అలంకరణ చేశారు.



## అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి

### ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



**మఖ్తల్, ఆగస్టు 08 (జనంసాక్షి)**
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రుద్ర సముద్రం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని మక్తల్ మండల తహసిల్దార్‌కి శుక్రవారం నాడు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రుద్రసముద్రం గ్రామంలోని బస్ స్టాప్ చౌరస్తాలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గత అర్ధరాత్రి కరెంటు లేని సమయంలో కొంతమంది గుర్తు తెలియని దుండగులు చూపుడు వేలును, కళ్లద్దాలు, మొహం, తల మీది భాగాలను విరగొట్టి, ధ్వంసం చేశారని అన్నారు. గతంలో కూడా 2 సార్లు ఇదే మాదిరిగా అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారని తెలిపారు. గతంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోలీసులకు, అధికారులకు, పిర్యాదు చేసినప్పటికి ఎలాంటి రక్షణ చర్యలను గానీ, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. వారం రోజుల్లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి, అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని లేనియెడల చలో రుద్ర సముద్రం వంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చి రాష్ట్రవ్యాప్తంగా వేల మందిని గ్రామానికి తరలించి ధర్నా, రాస్తారోకో వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. తహసిల్దార్ వెంటనే పోలీసులకు, పై అధికారులకు విషయాన్ని తెలియజేసి చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఎమ్మార్పీఎస్ జీర్గల్ నగేష్ మాదిగ, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, కే ఎన్ పి ఎస్ విజయ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ సలహాదారులు డిహెచ్జి పోలప్ప, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకృష్ణయ్య, అంబేద్కర్ యువజన సంఘం రుద్రసముద్రం అధ్యక్షులు రాములు, రుద్ర సముద్రం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మారుతీ, నరసింహులు, జనార్ధన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల తిప్పలు

**పాలమాకుల సొసైటీ వద్ద చెప్పులు లైన్లో పెట్టి పడి గాపులు**

**ప్రభుత్వ నిర్లక్ష్యం తో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు**

**నంగునూర్, ఆగస్టు 8 (జనం సాక్షి)**
యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్న సంఘటన శుక్రవారం రోజు నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు లైన్‌లో చెప్పులు పెట్టి మరి పడికాపులు కాస్తున్నారు. రైతులు మాట్లాడుతూ రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్న రెండు బస్తాలు మాత్రమే ఇస్తా ఉన్నారు. చివరి వరకు లైన్ కట్టిన బస్తాలు అయిపోయినాయని నిర్లక్ష్యపు సమాధానం చెప్తా ఉన్నారు. ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడపా తడప వర్షాలతో పంటలు సాగు చేస్తున్న రైతన్నకి ఎరువుల కొరత, లేకుండా చేయాలని తక్షణమే ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు దృష్టి సారించి యురియా బస్తాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**మిడ్జిల్ ఆగస్టు 8 (జనం సాక్షి)**
మండలం లోని మల్లాపూర్ గ్రామానికి చెందిన విభూతి రంగమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యముతో బాధపడుతూ హైదరా బాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. మరణ వార్త తెలుసుకున్న గ్రామస్తుడు కొప్పుల మధు వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల గాను రూ. 5000 ఆర్థిక సహా యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీల్వర్ లింగం గౌడ్, చెన్నయ్య, పోషయ్య. ఆంజనేయులు, రాములు, అంజమ్మ, చెంద్రకళ తదితరులు ఉన్నారు.

## నీటి సమస్యను తీర్చేందుకే బోరు మోటర్ల ప్రారంభం

### - మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత

**జడ్చర్ల, ఆగస్టు 8 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో నీటి సమస్యను పరిష్కరించేందుకే బోరు మోటార్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు హనుమాన్ వీధిలో ఏర్పాటు చేసిన మంచి నీటి బోరు మోటర్ ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రిన్సిపాల్టీ పరిధిలో ప్రజల నీటి కష్టాలను తీర్చేందుకు బోరు మోటార్లను ప్రారంభించడం జరుగుతుందని, కాలనీవాసులు బోరు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహన్, రమేష్, నాయకులు కోనేటి నరసింహులు, కృష్ణారెడ్డి, శ్యామ్, బుక్క చెన్నయ్య, సుధాకర్, నారాయణ, కాలనీవాసులు లక్ష్మమ్మ, అనసూయ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మద్దతుగా కదిలిన బిజెపి శ్రేణులు



**ఉర్కొండ ఆగస్టు 8, (జనం సాక్షి) :** కేంద్ర సహాయం మంత్రి బండి సంజయ్‌కు మద్దతుగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ పిలుపుమేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాగులు దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యం లో ఊరుకొండ మండల బిజెపి నాయకులు హైదరాబాదుకు బయలుదేరడం జరిగింది.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బట్టబయలు చేసే కీలక ఆధారాలతో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ సంబంధించిన సిట్ విచారణకు కేంద్ర సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ సంబంధించి ఖైరతాబాద్ దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో సిట్ విచారణకు ర్యాలీగా బండి సంజయ్‌తో పాటు పాల్గొన్నారు. బిజెపి నాయకులు దివాకర్ గౌడ్, టీ అరవింద్ గౌడ్, రాజశేఖర్. తాడేం చిన్న, మహేందర్,తిరుపతి రెడ్డి,రాజ్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'తిరంగా అభియాన్'ను విజయవంతం చేయండి

### - జిల్లా కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

**వనపర్తి టౌన్ ఆగస్టు 8 (జనంసాక్షి)**
బీజేపీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు వెంకటేష్ అధ్యక్షుతన హర్‌ఘర్ తిరంగా వనపర్తి మండల కార్యశాల నిర్వహించారు. మండల కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, హర్ ఘర్ తిరంగా అభియాన్ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మార్గ నిర్దేశం మేరకు ఆగస్టు 9 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రతి పోలింగ్ బూత్‌లో నిర్వహించాలని పోలింగ్ బూత్ కు ఒక ప్రముఖ్ నియమించి ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం అందించి అధిక శాతం పిల్లల చేత జెండా ఆవిష్కరణ చేయించాలన్నారు. మండల కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి కోశాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు జిల్లా కౌన్సిల్ సభ్యులు పి బాలరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహ వెంకటేష్ నాయక్ అంజి సంపత్ సోమన్న నాగరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

### - డాక్టర్ మంజూర్ హమ్మద్,పంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి



**నారాయణపేట ఆగస్ట్ 08 (జనం సాక్షి):**
నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలు, చుట్టుపక్క ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి దగ్గర ఉన్న డ్రమ్ములను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. డాక్టర్ మంజూరు హమ్మద్. గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి శుక్రవారం గ్రామంలోని గొల్ల గేరి బొడ్రా వీధిలో పరిసరాలను పరిశీలించి డ్రైడ్, ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే వర్షాకాలం కాబట్టి ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలించే అవకాశాలు ఉన్నాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి .ఆశ వర్కర్ కల్పన అంజమ్మ బిల్ కలెక్టర్ నరసింహ.పంచాయతీ కార్మికులకు కిష్టప్ప సాయిలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్.కిషోర్



**మానవపాడు, ఆగస్టు 8 (జనం సాక్షి) :**
జోగులంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన మంద సల్వన్న కుమారుడు మంద సతీష్ కుమార్ వెడ్స్ సుచరితల వివాహ వేడుకకు శుక్రవారం కర్నూలు జిల్లా కేంద్రం లో హాజరైన జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ కిషోర్ కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో అమరవాయి మాజీ సర్పంచ్ రోషన్న, డాక్టర్ హుస్సేన్, సురేష్, దినకర్, యోబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**మల్దకల్ ఆగస్టు 8(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని న్యూ ట్రినిటీ హైస్కూల్లో శుక్రవారం రక్షాబంధన్ పాఠశాలలో విద్యార్థులు స్వయంగా రాఖీలను తయారు చేసి ముందస్తుగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. అన్నదమ్ములు,అక్కాచెల్లెల అనుబంధం ప్రతీక రాఖీ పౌర్ణమి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీ కడుతూ,నీవు నాకూ రక్ష, నేను నీకు రక్ష అంటూ రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అక్షయ రెడ్డి,మాట్లాడుతూ " రాఖీ పండుగ పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో సోదర భావం భావం అలవరచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుప్రియ, లిఖిత,లావణ్య ప్రమీల,ప్రభాకర్,శంకర్ నాయుడుపాల్గొన్నారు.

## సాహితీ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలు

**భూత్పూర్ ఆగస్టు 08(జనంసాక్షి):**
పట్టణంలోని సాహితీ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలు శుక్రవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ, నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో ఈ పండుగ జరుపుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ బషీరా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

- లక్కీ డిప్ ద్వారా ఎంపిక
- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నుషిత

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 8 (జనం సాక్షి)**
హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న షెడ్యూల్డ్ విద్యార్థిని, విద్యార్థులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీన జరగవలసిన లక్కీ డిప్ కార్యక్రమం 11వ తేదీన సాయంత్రం 3జ00 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఆధ్వర్యంలో ఐడిఓసి మీటింగ్ హాల్ నందు లక్కీ డిప్ ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరూ హాజరు కావాలని ఆమె తెలిపారు.

## రైల్వే అండర్ పాస్ వద్ద అవస్థల ప్రయాణం

- లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

**మానవపాడు, ఆగస్టు 8 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రయాణికులు అవస్థలు పడుతు న్నారు. ఇటీవల కురిసిన వర్షానికి అండర్ పాస్‌లో నీరు నిలిచింది. దీంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు, రైతులు, ప్రజలు, ఎమర్జెన్సీ అంబులెన్స్ సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. నిర్మాణ సమయంలో వర్షం నీరు బయటకు వెళ్లేందుకు ఏర్పాటు చేయలేదని ప్రజలు అంటున్నారు. రైల్వే అధికారులు స్థానిక



అధికారులు వెంటనే స్పందించి వర్షపు నీరు ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతాం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ

**ఉర్కొండ ఆగస్టు 8 (జనం సాక్షి)**
బీసీలు 42 శాతం రిజర్వేషన్ల అమలు కొరకు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ అన్నారు. ఉరుకొండ మండల కేంద్రం లో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఇప్పటికీ 78 సంవత్సరాలు పూర్తవుతున్న బీసీలు దాదాపుగా అధికారికంగా 60 శాతం గా ప్రకటించిన వాస్తవంగా బీసీలు 85% ఉన్న ప్పటికీ కులాలుగా విభజించి పాలించే విధంగా పాలకులు అనాదిగా బీసీలను అణచివేస్తూ రాజ్యాధికారంలో బీసీలకు అన్యాయం జరుగుతున్న మాయమాటలు చెప్పి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తూరని ఓట్లను దండుకుని బీసీలను చిన్నచూపుచూస్తున్నారని, మనమంతా ఒకే తాటిపై ఉండి బీసీలందరూ పోరాడి అన్ని



రంగాలలో హక్కులు కల్పించే విధంగా ఆర్టికల్ నిర్మించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీలే ఎక్కువ ప్రజాప్రతినిధులుగా గెలిచే విధంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసి రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానుగుల జంగయ్య, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు ,ఓర్సు అంజనేయులు, రాజేందర్ గౌడ్, గోవింద శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుదర్శన్, నాగరాజు బ్రహ్మచారి, రేపని శ్రీనివాస్ ,మాదారం యాదయ్య రాచకొండ గోపి, జమ్ముల శివశంకర్, దయ్యాల శివకుమార్, శివుడు, ముత్యాలు, రాజు యాదవ్, జమ్ముల జంగయ్య, జుట్టుపల్లి ఆంజనేయులు, వివిధ గ్రామాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి




- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 8 (జనం సాక్షి)**
నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండ జోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగరావు అన్నారు. శుక్రవారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. యాక్షన్ ప్లాన్, మందులు, ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు. జిల్లా వైద్య అధికారి సిద్దప్ప, జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, మున్సిపల్ కమిషనర్ దశరథ్,ఎస్సి కార్పొరేషన్ ఈడీ నిశిత,ఐటిఐ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసూన రాణి, డా. రాజు, మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌పై బిజెపికి చిత్తశుద్ధి లేదు

- బిజెపి టీఆర్ఎస్ నాకలు చెల్లు
- చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో అమలు చేయాలి
- రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్ డిమాండ్

**వనపర్తి బ్యూరో ఆగస్టు 8 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో వెనుకబడ్డ బీసీలను చట్టసభలతో సైతం ఉద్యోగ పరంగా రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ బీసీల రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రిజర్వేషన్లను అమలు చేస్తున్న సందర్భంలో కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తుందని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన



కార్యదర్శి సీనియర్ నాయకుడు చీర్ల జనార్ధన్ సాగర్ ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కోసం జనగణ చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. రాజకీయాలు వేరు అయినప్పటికీ బీసీల సమస్య పైన అన్ని పార్టీల బీసీ నాయకులు కలిసికట్టుగా 42% రిజర్వేషన్లను స్థానిక ఎన్నికల్లో అమలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆడపిల్లలకు షీ టీమ్ పోలీసుల అవగాహన



**నర్వ ఆగస్టు 8 (జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం నర్వలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్,మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్, రాంగ్ కాల్స్ మెసేజెస్, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థుల కు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా,వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీంమ్ ఫోన్ నంబర్ 8712670 398కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొ ప్యంగ ఉంచడం షీ టీమ్, ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. షి టీమ్ పోలీసులు చెన్నప్ప జ్యోతి కవిత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్దకల్ ఏపిఎంగా భీంసేన్ నాయుడు

**మల్దకల్ ఆగస్టు 8(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఒకసారి శుక్రవారం నూతన ఏపీఎంగా భీమసేన్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు.కొత్త ఏపీఎంకు, ఏపీఎంనరహరి సీసీలు జయన్న, మల్లకల్, సలోమి, వీరమ్మ, వెంకటేష్, అకౌంటెంట్ సంధ్య,వికలాంగుల సిబ్బంది స్వాగతం పలికారు.ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం నరహరి ధరూర్ మండలానికి బదిలీపై వెళ్లారు. మహిళలకు రుణాలను ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.



# సకల శుభకరం.. వరలక్ష్మీ వ్రతం..!

శ్రావణమాసం.. అంటేనే పలు శుభాల సమాహారం.. శుభకార్యాలకు ఈ మాసం చాలా అనువైనది. అలాంటి శ్రావణం లో రెండవ శుక్రవారం ఆచరించే వరలక్ష్మీ వ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్ని నిర్వహించడంతో లక్ష్మీదేవి కృప కలిగి ఐశ్వర్యంతో పాటు సకల శుభాలు కలుగుతాయని, స్త్రీలు దీర్ఘకాలం సుమం గళిగా ఉండేలా దేవతలు దీవిస్తారని పురాణాలు చెబుతున్నాయి. శ్రావణమాసంలో పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున వర లక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాల్లో కూడా ఈ వ్రతాన్ని చేయవచ్చునని వేద పండితులు చెబుతున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరంగా కూడా శ్రావణం ఎంతో ప్రాధాన్యతను సంత రించుకున్నది. ఈ నెలలో నోములు, వ్రతాలు, పండుగలతో ప్రతి ఇల్లు కూడా కళకళలాడుతూ ఉంటుంది. ప్రతి ఇంట్లో ఒక విధమైన లక్ష్మీకళ ఉట్టిపడుతూ ఉంటుంది. రుతువులలో మూడవదైన వర్షరుతువు ఈ మాసంతోనే ప్రారంభమ వుతుంది. అందుకే వ్యవసాయ పరంగా కూడా ఈ మాసం ప్రాముఖ్యాన్ని పొందింది. జ్యోతిష శాస్త్రం ప్రకారం ఈ మాసంలో పుట్టినవారు వేదోక్త కర్మలను వేయించడంలో సమర్థులవుతారు. ఆందరిచేత గౌరవించబడుతారు. కీర్తి ప్రతిష్టలను పొందుతారు. సమాజ శ్రేయస్సును కోరే వారవుతారు. శ్రీకృష్ణ భగవానుడు శ్రావణ మాసంలోనే జన్మించారు. విద్యాధి దేవుడైన హయగ్రీవుని జయంతి కూడా ఈ నెలలోనే వస్తుంది. తల్లి దాస్యాన్ని విడిపించేందుకు గరుడుడు అమృత భాండాన్ని సాధించింది కూడా ఈ శ్రావణంలోనే. అందుకే ఈ మాసం ఎంతో విశిష్టమైనదిగా చెప్ప బడుతోంది..

## మూడవ శ్రావణ శుక్రవారం..వరలక్ష్మీ వ్రతం
## భారీ సంఖ్యలో పూజల్లో పాల్గొన్న మహిళలు
## జిల్లా వ్యాప్తంగా వైభవంగా వరలక్ష్మీవ్రతాలు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 8 (జనం సాక్షి)**

శ్రావణ మాసంకు ప్రత్యేక విశిష్టత హిందువులు జరుపుకునే పండుగల్లో శ్రావణ మా సంకు ప్రత్యేక విశిష్టత ఉంది. ఈ శ్రావణమాసం వచ్చే వరలక్ష్మి వ్రత మహెూత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత సంతరించుకుని ఉంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం శ్రావణ మాసం అంటే పండుగలు, వ్రతాల మాసంగా పరిగణిస్తారు. ఈ మాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో నిష్టగా జరుపుకుంటారు. వరాలిచ్చే తల్లి వర మహాలక్ష్మీని ఎవరైతే భక్తి శ్రద్ధలతో తనను కొలుస్తారో.. వారందరి కోరికలను తీర్చే కల్పవల్లిగా సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువు స హధర్మచారిణి అయిన లక్ష్మీదేవి అష్టావతరాలలో వర లక్ష్మీదేవి ఒకరు. ఈ వ్రతాన్ని ఆచరించేందుకు ఎలాంటి నిష్టలు, నియమాలు, మడులు ఉండాల్సిన అవసరం లేదు. ఎవరైతే స్వచ్ఛమైన మనసు, ఏకాగ్రత ఉండే భక్తితో ఈ వ్రతం చేస్తారో వారందరికీ శుభయోగం కలిగి, అమ్మవారి అనుగ్రహం కచ్చితంగా లభిస్తుందని పండితులు చెబు తున్నారు. మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతంను ఆచరిస్తారు.

**వ్రత విధానం ఇలా..**

ఈ వ్రతం రోజున ఉదయాన్నే ముత్తైదువులు మంగళస్నానాలను ఆచరించి, నూతన వస్త్రాలను ధరించాలి. తరువాత పూజకు నిర్ణయించుకున్న స్థలంలో మండపాన్ని ఏర్పరచుకోవాలి. దాని మధ్యలో కలశాన్ని నెలకొల్పి లక్ష్మీదేవి ముఖాన్ని తీర్చిదిద్దిన కొబ్బరికాయను ఆ కలశంపై ఉంచాలి. అనంతరం లక్ష్మీదేవిని కలశంలోకి ఆహ్వానింపజేసి వ్రత విధానంతో పూజించాలి. మహా నివేదనలో వివిధ రకాల పిండివంటలను నివేదించాలి. ఈ వ్రతంలో కూడా తోరపూజ (3 పాతలు కలిగిన దారం) తప్పనిసరి. పూజ ముగిశాక ఆ తోరణాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. చాంద్రమానం ప్రకారం సంవత్సరంలో ఐదవ మాసం శ్రావణ మాసం. ఈ మాసంలోని పౌర్ణమి నాడు చంద్రుడు శ్రవణా నక్షత్రానికి చేరువలో ఉండడం చేత ఈ మాసానికి శ్రావణమాసమనే పేరొచ్చింది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం కూడా శ్రవణా నక్షత్రం కావడం చేత శ్రావణ మాసం ఎంతో ఉత్కృష్టమైనదిగా చెప్పబడుతుంది.

**జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, సదాశివపేట, పటాన్చెరు, జహీరా బాద్, ఝరాసంగం, జోగిపేట్, నారాయణ ఖేడ్, న్యాల్కల్, రాయికోడ్ తదితర గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కొన్ని ఆలయాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

# ప్రజా వీరుడు పండుగ సాయన్న

## బాదేపల్లి, కావేరమ్మపేట ముదిరాజ్ యువ సేన






**జడ్చర్ల, ఆగస్టు 8 (జనంసాక్షి):**

బడుగు బలహీన వర్గాలను బానిసత్వం, పెత్తందారి వ్యవస్థ నుండి విముక్తి చేయడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్, ప్రజా వీరుడు పండుగ సాయన్న అని బాదేపల్లి, కావేరమ్మపేట ముదిరాజ్ యువ సేన నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ బంధుక్, ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కావేరమ్మపేట, బాదేపల్లి ముదిరాజ్ యువ సేన ఆధ్వర్యంలో సిగ్నల్ గడ్డ పూలే చౌరస్తా, కావేరమ్మపేట బొడ్రాయి చౌరస్తాలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి తన సొంత పాలన వ్యవస్థను స్థాపించుకొని ప్రజల మానప్రాణాలను హరిస్తున్న దొరల, దేశ్ ముఖ్ ల, అధికారుల, సంపన్నుల ఆట కట్టించి ప్రజా వీరుడిగా పేద ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. పండుగ సాయన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బానిసత్వం, పేదరికం దోపిడీ లేని ఉన్నత సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ కులస్తులు, పండుగ సాయన్న అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు : ఏఓ

**వీపనగండ్ల ఆగస్టు 9 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల, కల్వరాల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్స్ ప్రతిరోజు అమ్మిన యూరియాను రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ద్వారా యూరియా బస్తాలు ఇవ్వాలని సలహా ఇచ్చారు. ప్రతి ఎకరాకు రెండు యూరియా సంచులు ఇవ్వాలని, ఎరువుల దుకాణాలలో నిలువ పట్టికను దుకాణాల ముందర ఉంచాలని అన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులకు ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అధిక ధరలకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్నామని అన్నారు.

# నాగర్‌కర్నూల్ పట్టణంలో అభివృద్ధికి మరో అడుగు

**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 8(జనంసాక్షి):**



నాగర్ కర్నూల్ జిల్లా నగరంలోని నల్లవెల్లి రోడ్‌లో, రూ. 3 కోట్ల వ్యయంతో మంజూరు అయిన సీసీ రోడ్లు, పలు అభివృద్ధి పనులకుభూమిపూజ చేసి, పనులను ప్రారంభోత్సవం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, పట్టణాన్ని శాశ్వత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రతి రూపాయి ఉపయోగించబడుతుంది. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, వేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ మాజీ కౌన్సిలర్స్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బూనేటి ఆంజనేయ స్వామి జాతర

**కొత్తపల్లి ఆగస్టు 8 (జనంసాక్షి) :** కొత్తపల్లి మండలంలోని బోనేడు గ్రామంలో నేడు శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ చాకలి పురుషోత్తం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి ఒకటి గంటల వరకు స్వామి వారికి ఊరేగింపుగా బూనేటి శివారులో ఉన్న పెద్దబావి నుండి జల్లిబిందే కార్యక్రమం, అనంతరం మధ్యాహ్నం ఒకటి గంటలకు స్వామివారికి అభిషేకం, రాత్రి సంకీర్తన భజనలు, అదేవిధంగా రాత్రి 9 గంటల నుండి రెట్టపట్ల కార్యక్రమం ఉంటుంది. ముగ్గురిని ఓడించిన వారికి కొబ్బరికాయ ఐదుగురుని ఓడించిన వారికి వెండి కడియం ఇవ్వబడుతుందని, ఆదివారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుండి, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**వెల్దండ ఆగస్టు 08 ( జనంసాక్షి ) :** వెల్దండ మండల కేంద్రంలోని బహుజన యోధుడు పండుగల సాయన్న చిత్రపటానికి ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ వర్గాల మధ్య ఐక్యతకు సామాజిక న్యాయానికి మార్గదర్శకంగా నిలిచిన పండుగల సాయన్న తెలంగాణ భూమి మీద మీ త్యాగాలు ఎప్పటికీ మరువదని పండుగల సాయన్న జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి బస్నమోని లింగం, కృష్ణ ముదిరాజ్, కొయ్యల పుల్లయ్య, గుద్దటి నారాయణ, ఎర్ర శీను, రంగ రాతి శ్రీశైలం, మల్లేష్, పిల్లి శ్రీను, అన్నెపు ప్రశాంత్, శివ, రామకృష్ణ, మట్ట భరత్ గౌడ్, సుధ కుమారు, పుట్ట శివ, శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల స్థాయి కార్యాశాల సభ

**రేవల్లి, ఆగస్టు 08 (జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ విభజన గాయాల స్మృతి దినం హర్ గర్ తిరంగా తిరంగా యాత్రలపై మండల స్థాయి కార్యాశాల నిర్వహించడం జరిగింది. గోపాల్ పేట్, రేవల్లి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, బాలు నాయక్ ఆధ్వర్యంలో గోపాల్ పేట మండలంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగర వేయాలి అని కోరారు. అదేవిధంగా దేశం కోసం విభజన గాయాల స్మృతి ఎంతోమంది ప్రాణ త్యాగాలకై బ్రిటిష్ ప్రభుత్వానికి దీటుగా పోరాడిన మహానుబావులను స్మరించుకొని, వారి త్యాగాలను గుర్తు చేస్తూ ఈ సభను మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమానికి గోపాల్ పేట్, రేవల్లి మండల ఇన్చార్జులు కదిరే మధు, ప్రవీణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మనీ వర్ధన్ సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శివ, బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలి

**- జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 8 (జనం సాక్షి)**

జిల్లాలో వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆదర్శవం తంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వస తుల కోసం పూర్తిస్థాయి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. జోగు లాంబ గద్వాల జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "అటల్ వయో అభివృద్ధి యోజన" పథకం కింద మంజూరైన వయో వృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించేందుకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా మహిళా,శిశు, వికలాంగుల సంక్షేమ అధికారిణి సునంద,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి. రమేష్‌ల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ డే కేర్ సెంటర్‌ను ప్రతిష్టాత్మ కంగా, ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహిం చాలని సూచించారు. వారికి నాణ్యమైన పౌష్టి కాహారం అందించడమే కాకుండా మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వసతుల కోసం తాను పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని సునంద, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సంగాల అయ్యప్ప రెడ్డి, సభ్యులు విశ్రాంత జిల్లా లెప్రసి అధికారి మల్లికార్జున్, నెట్‌వర్క్ ఇంజనీర్ బండారి పాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చితిలావస్థలో గ్రామ పంచాయతి ట్రాక్టర్

**ఎక్కడికక్కడ ఉడిపోతున్న ట్రాక్టర్ భాగాలు**
**అధికారులు మారినా మారని పని తీరు**



**ఝరాసంగం,ఆగస్టు 8(జనం సాక్షి):** గత ప్రభుత్వ హాయాంలో గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిమిత్తం పంచాయతీకి ఒకటి చొప్పున ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. ఈ ట్రాక్టర్ల ద్వారా ప్రతినిత్యం గ్రామంలోని చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లోకి తరలించేవారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ పాలకవర్గం ఉన్నంతవరకు సజావుగానే కొనసాగింది. పంచాయతీల పాలకవర్గం గడువు ముగిసి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైనప్పటి నుండి చెత్త సేకరణ విషయం పక్కన పెడితే ట్రాక్టర్ల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఇందుకు ఉదాహరణ ఝరాసంగం మండల పరిధిలోని భోజ్జనాయక్ తండా ట్రాక్టర్ కనబడుతుంది.ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపమా లేక పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యమో కానీ పంచాయతీ ట్రాక్టర్ మాత్రం పెట్టిన దగ్గరనే తుప్పు పట్టడమే కాకుండా ఎక్కడికక్కడ ట్రాక్టర్ భాగాలు ఉడిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాక్టర్ మరమ్మతులు చేయించి చెత్త సేకరణకు ఉపయోగించాలని తాండావాసులు కోరుతున్నారు.

## గ్యాస్ లీకైన ఘటనలో ఒకరు మృతి



**ఝరాసంగం, ఆగస్టు 8(జనం సాక్షి):** మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఓ ఇంట్లో వంట గ్యాస్ లీకైన ఘటనలో తల్లి, కుమారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో తల్లి గొర్రెకంటి శంకరమ్మ (65) హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త బక్కన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన ప్రభు, విట్టల్ చికిత్స పొందుతున్నారు.

## అంధకారంలో హరిజన వాడ



**పాపన్నపేట, ఆగస్టు 8 (జనంసాక్షి) :** ఓ వైపు వర్షాలు .. మరో వైపు పిచ్చి మొక్కలు,దోమల బెడద,వెలుగు ఉండక పోవడంతో ఆ ప్రాంత జనాలకు ఇబ్బందిగా మారింది. మండల కేంద్రం పాపన్నపేట లోని పెద్ద హరిజన వాడ ప్రాంతంలో,బుడగ జంగాల ఇండ్ల వద్ద విద్యుత్ స్థంభాలకు కు ఏర్పాటు చేసిన లైట్లు పనిచేయడం లేదు. దీంతో అక్కడ వెలుతురు లేక అంధకారం నెలకొంది. సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## "నీవు నాకు రక్ష మన మిద్దరం దేశానికి రక్ష" : ఏబీవీపీ

**వనపర్తి టౌన్ ఆగస్టు 8 జనంసాక్షి**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. "నేను నీకు రక్ష నీవు నాకు రక్ష, మనమిద్దరం ఈ దేశానికి రక్ష" అన్న భావనతో దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో పలు విద్యాలయాల్లో రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ సోదర-సోదరీ బంధాన్ని బలపరుస్తుందని, స్త్రీల పట్ల సోదరి భావంతో ప్రవర్తించాల్సిన అవసరాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, ప్రేమతో జీవించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, స్త్రీలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, ఇది సోదర భావనలోపమే కారణమని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మనకు రక్షణ కవచంలా ఉన్నాయని, వాటిని మరువకుండా పాటించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. కార్యక్రమంలో సంతోష్, వెంకటేష్, నితిన్, మహబూబ్, భరత్, సిద్దు తదితర ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ శెట్కార్ జన్మదిన వేడుకలు




**నాగలిగిద్ద ఆగస్టు 08 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ నియోజికవర్గంలో, జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ శెట్కార్ గారి జన్మదినాన్ని యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ కూడలి వద్ద టపాసులతో, కేక్ కట్ చేసి అందరూ కలిసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా విధానాన్ని తెలియచేస్తూ, ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పటేల్,మనూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పటేల్,మనోజ్ పటేల్, దత్తు రెడ్డి, సాయి చరణ్, నొమన్,భూపాల్ నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ రూప్సింగ్ పురంజన్, కొండల్ రెడ్డి, సోపాన్ రావు, శ్రీశైలం, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వీరుడు పండుగ సాయన్న

## జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు




**నారాయణపేట ఆగస్టు 8(జనం సాక్షి):** జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు జరుపు కోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు లు నాగరాజు మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి, వర్ధంతిలను తెలంగాణ ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించేలా చేయాలని, శాసన సభ్యురాలు పర్ణిక రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడాల, మాత్స్య శాఖ, యువజన సర్వీసుల మంత్రి ముదిరాజ్ ముద్దుబిడ్డ డాక్టర్ వాకిటి శ్రీహరికి త్వరలో కలిసి వినతి పత్రం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటుకు తగిన స్థలాన్ని పరిశీలించి విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా ముదిరాజ్ సంఘం చేస్తుందని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య మాట్లాడుతూ ముదిరాజుల కు పండుగ సాయన్న జీవితం ఆదర్శప్రాయంగా ఉందని పండుగ సాయన్న ఆశయాలను అంద రూ యువకులు, ముదిరాజులు,బీసీలు ఆదర్శం గా తీసుకొని ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడు తూ 1860 నుంచి 1890 మధ్యకాలంలో తన పోరాటాలను పెత్తందారులపై, భూస్వాములపై, పట్వారిలపై కొట్లాడి పెద్దోన్ని కొట్టు పేదోలకు పంచు అనే నిదానంతో జీవించిన పండుగ సాయన్న జీవితం అందరికీ ఆదర్శంగా ఉండాల ని త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని నారాయణ పేట జిల్లాలో ఏర్పాటుకు నాగరాజు నేతృత్వంలో కచ్చితంగా కమిటీ ఏర్పాటు చేసుకొని విగ్రహ ఏర్పాటుకు చేసే విధంగా చేస్తామని, ఈ కార్యక్రమంలో పట్టణ భాజపా అధ్యక్షులు పోశల్ వినోద్ జిల్లా ఆర్టిఏ మేంబర్ పోషల్ రాజేష్, పళ్ళ వెంకట్రాములు మ్యాకల హన్మంతు, డాక్టర్ కాకర్ల భీమయ్య,గోవిందుగేరి గోపాల్, ఆకుల వెంకటేష్,ల్యాబ్ నర్సింహా, సంజీ వ్ ప్రకాష్, గుడుగు లక్ష్మమన్,రామకృష భైరం కొండ, దుబాయ్ వెంకట్రాములు,హన్మంతు పళ్ళ నవీన్ కుమార్,సాయిలు,మన్నే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ

## నేడు రక్షాబంధన్



**రాజోలి, ఆగస్టు 8 (జనంసాక్షి) :** నవీన జీవన విధానం ఎంత అధునాతనంగా ఉన్నా..అంతర్లీన అనుబంధాలకు దేశంలో ఎన్నటికీ తరగని ఆదరణ ఉంది. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లది అనురాగ బంధం. రక్తం పంచుకొని పుట్టిన వారిది విడదీయలేని, జీవితాంతం తరిగిపోని ఆప్యాయతం బంధం. ఎక్కడ ఉన్నా పరస్పరం యోగక్షేమాలు తెలుసుకొని ఆత్మీయతలు పంచుకునే ఈ బంధాన్ని శాశ్వతంగా నిలిపేది రాఖీ పండుగ. సోదరీసోదరుల అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకను నేడు ఉమ్మడి జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు.్ల రాఖీ విశేషం రాఖీ, రక్షాబంధన్, రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి, జంధ్యాల పూర్ణిమ అని పిలుస్తారు. అన్నాచెల్లెళు ్ల లేదా అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని, తమ్ముడికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషం. రక్షాబంధన్ రోజు సోదరీమణులు కట్టిన రాఖీలతో సోదరుల ముంజేతులన్నీ వివిధ రంగులు, డిజైన్ల రాఖీలతో కళకళలాడుతాయి. దీనికి ప్రతిగా సోదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తూ అన్నదమ్ములు తమకు తోచనింత కట్నకానుకలు ఇచ్చి వారి ఆశీస్సులందుకుంటారు.

## సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటే రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

- రైతు నాగరాజు గౌడ్ ఖానాపూర్



**కృష్ణ, ఆగస్టు 8 (జనం సాక్షి):** ఎరువుల కోసం 20 రోజులుగా పడిగాపులు కాసిన ఎరువులు దొరకక పోవడడంతో మాకు ఎరువులు ఇవ్వాలని కృష్ణ-మాగనూర్ మండలాల సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డిని కృష్ణ మండల రైతులకు ఎరువులు ఇవ్వమని అడుగగా నేను మీకు ఎరువులు ఇవ్వను ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి ఏ అధికారికైనా చెప్పుకోండి అంటూ మాపై దురుసుగా మాట్లాడుతూ, మాపై చేయి చేసుకున్న సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, క్లర్ ఆంజనేయులు పై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు అడవి ఖానాపూర్ నాగరాజ్ గౌడ కోరారు.

## ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యం

-మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్






**భూత్పూర్,ఆగష్టు 08 (జనంసాక్షి) :** పరిశుభ్రత,ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా డ్రై డే ఫ్రైడే చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ తెలిపారు. శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది చేపట్టారు.పట్టణంలోని 9 వార్డు ,గ్రంథాలయం పరిసర ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించి స్ప్రే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతను దర్శించి .. పల్లకీ నిర్వహించి

**పాపన్నపేట, ఆగస్టు 8 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. శుక్రవారం పౌర్ణమి వేళ వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా కన్నుల పండువగా నిర్వహించారు. సుందరంగా పూలతో అలంకరి ంచిన పల్లకీలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ రాజగోపురం నుండి శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కోనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వనదుర్గమ్మ ను దర్శించుకుని, పలు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,శ్యామ్ తదితరులు ఉన్నారు .

# కున్సిలో ఘనంగా సాయన్న జయంతి



**క్రిష్ణ, ఆగస్టు 8 (జనం సాక్షి):** మండలం కున్సీ గ్రామంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ దగ్గర పండుగల సాయన్న చిత్రపటానికి పూల మాల వేసి జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడిన బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప నైజం నవాబులను ఎదిరించి వారు దోచుకున్న సొమ్మును ధాన్యాన్ని ప్రజలకు పంచి ప్రజలను చైతన్యం చేసిన పండుగల సాయన్న ముదిరాజ్ కులంలో పుట్టడం గర్వకారణం అని వారిని ఆదర్శంగా తీసుకొని ముదిరాజ్ లు ఏ పార్టీలో ఉన్న రాజుల వలె సాయన్న స్ఫూర్తిగా ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్బంగా మ్యాకల భీమ్, బడల్ శరణు మాట్లాడారు. కార్యక్రమం లో ముదిరాజ్ పెద్దలు సిద్దప్ప మాస్టర్, రాంచదర్ మాస్టర్, మ్యాకలి మహాదేవ్, నల్లే శ్రీనివాస్,దుకాణం మహాదేవప్ప,పిట్టల చంద్రశేఖర్ ఖాన్ దొడ్డి నారాయణ, టీ సుగప్ప, జి మాణిక్యప్ప,మ్యాకల బాబు నల్లే వెంకటేష్, జె కిరప్ప,పిట్టల ప్రభు, బుర్ర రమేష్, బల్లెం కిష్టప్ప, బుర్ర తిరుమలేష్,ఏ సాంబ, గొర్రె సహదేవ తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలు



**భూత్పూర్ ఆగష్టు 08(జనంసాక్షి):** పట్టణంలోని సాహితీ పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలు శుక్రవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ, నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో ఈ పండుగ జరుపుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ బషీరా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాల కొరతతో తిప్పలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలి వదిలేసింది**

**- మండల బిఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి**



**నంగునూరు ,ఆగస్టు 8 (జనం సాక్షి)**

రైతే ఏడ్చిన రాజ్యం , ఎద్దేడ్చిన ఎవుసం బాగుపడదు.. రైతులకు యూరియా కొరత, ఎరువుల కొరత, విత్తనాల కొరత తో తిప్పలు పడతా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పూర్తిగా గాలికి వదిలేసిందని, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, ఆరోపించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో నాయకులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు రాగుల సారయ్య, అనగోని లింగం గౌడ్‌లు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందిం చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఒక యూరియా విషయంలో కాకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. మీకు చిత్త శుద్ధి ఉంటే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు సరిపడా యురియా అందించిందని గుర్తు చేశారురానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో రైతులు బీసీ ప్రజానీకం కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్తారని ఖచ్చితంగా రైతులకు సరిపడా యూరియా అందించక పోతే బిఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ గౌడ్,వీరయ్య గౌడ్, శ్రీకాంత్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చూపించాలి

బిఆర్ఎస్ అని, స్వరాష్ట్ర సాధన అనంతరం 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతన్నల సంక్షేమానికి కేసీఆర్ ప్రాధాన్యత ఇవ్వడం వల్ల రైతుల ఆత్మహత్యలు ఆగిపోగా బూటకపు, అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెసు 18 నెలల కాలంలో దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతు ఆత్మహత్యలను తిరిగి చూస్తున్నామని కాంగ్రెసు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో తిరోగమనం పాలౌతుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో 8 జడ్పీ టిసి, ఎంపీపి స్థానాలతో పాటు అన్ని పదవు లను వందకు వంద శాతం గెలిచి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు విభేధాలు వీడి, అం దరిని కలుపుకుంటూ సమరోత్సాహంతో, ఐ కృతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కా ర్యక్రమంలో రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, నాయకులు పోకల మనోహర్, తులసీ రాం, నరసింహ్మా గౌడ్, తిరుపతయ్య, కేటి తిరుపతయ్య, ఎడ్మ సత్యం, శ్రీకాంత్ భీమా, అమినోద్దిన్ తదితరులు హాజరయ్యారు.



# రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**- జిల్లా ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 8 జనంసాక్షి**

రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. రాఖి పండగ సందర్భంగా శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్‌కి వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థినీలు రాఖీలు కట్టి, స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వారికి ధన్యవాదాలు తెలిపి, జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం, అని దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండగ సోదరా భావానికి ప్రతిక అని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని



విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి సరస్వతీ శిశు మందిర్ విద్యార్థినీలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# జడ్చర్లకు జవహర్ నవోదయ విద్యాలయం మంజూరు

**- నవోదయ మంజూరుకు ఎంపీ డీకే అరుణ సహకారం**

**- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, ఆగస్టు 8 (జనంసాక్షి):** నియోజకవర్గానికి విద్యారంగంలో మరో గర్వకారణమైన అవకాశం లభించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో స్థాపించబోయే జవహర్ నవోదయ విద్యాలయం, జడ్చర్ల నియోజకవర్గంలోని పెద్దయిపల్లిలో ఏర్పాటు కానుంది. నవోదయను నియోజకవర్గంలో ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించి మంజూరులో కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే పెద్దయిపల్లిలో రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం, మహబూబ్‌నగర్, జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యా రంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతున్నదానికి నిదర్శనం. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించేందుకు కృషి చేసిన ఎంపీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నవోదయ విద్యాలయం ద్వారా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నతమైన విద్యను ఉచితంగా అందించడంతో పాటు, వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుందని శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నా గొర్రెలు కనబడటం లేదు వెతికి పెట్టండి సారు..

**- గొర్రెల యజమాని పోలీసులకు ఫిర్యాదు**

**మహమ్మదాబాద్ /గండీడ్,ఆగస్టు 8 (జనంసాక్షి)**

గండిడు మండలంలోని వెన్నెచెడు గ్రామానికి చెందిన,చిలకల అంజయ్య అనే వ్యక్తి గొర్రెలను కాస్త పుట్ట గడిపేవాడు గురువారం రాత్రి తన ఇంటి దగ్గర గొర్రెలను నిలిపి రాత్రి 10 గంటలకు ఇంటికి వెళ్లి నిద్రించగా మధ్యరాత్రి సుమారు రెండు గంటల సమయంలో తన గొర్రెల వద్దకు వచ్చి చూడగా గొర్రెలు ఆపి ఉన్న స్థలంలో లేకపోవడంతో ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియజేశాడు.కుటుంబ సభ్యులు వచ్చి గొర్రెలను వెతకగా రోడ్డు పక్కన 100 మీటర్ల దూరం గొర్రెలు కనిపించగా ఒక్కసారిగా షాక్ అయ్యాడు గొర్రెల యజమాని గొర్రెలని లెక్కించగా 100 గొర్రెలకు 40 గొర్రెలు కనిపించక పోవడంతో బాధతో వాపైపోయాడు గత నెల 31న కొమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బుడ్డయ్య మల్లయ్య దొంగల మల్లయ్య వీర అందరూ కలిసి గొర్రెలను కాపలాను కాస్తూ జీవనం గరిపేవారు రాత్రి సమయంలో గొర్రెలను ఒకచోట మందగా ఉంచడంతో 600 గొర్రకు తెల్లారేసరికి 38 గొర్రెలు కనిపించకపోవడంతో గొర్రెల యజమాని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నా గొర్రెలను దొంగిలించారంటూ గొర్రెల యజమాని పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

# ఆకునూరు విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**చేర్యాల ఆగష్టు 08 (జనంసాక్షి) :** చేర్యాల మండలం ఆకునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కరాటే మాస్టర్ సాజీద్ పాషా విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు కరట శిక్షణ ఇస్తూ తిరిగి పాఠశాల నిర్ణయిత సమయంలోపు పాఠశాలకు హాజరవుతూ విద్యార్థులకు బోధన చున్నారు. ఈ సందర్భంగా పాష మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మరక్షణకై, ఆరోగ్యానికి, క్రమశిక్షణకు, మానసిక వికాసానికి విద్యార్థులకు కరాటే శిక్షణ ఎంతో అవసరము ఉన్నందున శిక్షణ ఇస్తున్నట్టు, కరాటే శిక్షణకు ఆకునూరు విద్యార్థులకు సహకరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారని, శిక్షణ ఇస్తున్నందుకు మాస్టర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## పెను ప్రమాదకరంగా మారిన గుంతల పూడ్చివేత

**- సేవ నిరతను చాటుకున్న అధికార పార్టీ నేత**

**న్యాల్ కల్, ఆగస్టు 08, (జనం సాక్షి) :** ఆసియా ఖండంలోనే అరుదైనది అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు. స్వాతంత్రానికి ముందు నిజాం నవాబుల కాలంలో నిర్మించిన రోడ్డది. న్యాల్ కల్ మండల పరిధిలోని రుక్మాపూర్, హద్దునూర్, న్యామతాబాద్, గంగువార్ గ్రామాల శివారులో గల రోడ్డుపై ఏర్పడ్డ అత్యంత పెను ప్రమాదకరంగా మారిన గోతులను దశాబ్ద కాలంగా కనీస మరమ్మత్తులు చేపట్టడంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సాధించ లేకపోయింది. దీంతో ద్విచక్ర, ఆటో వాహన చోదకులు, ముఖ్యంగా ఈ మార్గం ద్వారా కొత్తగా రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రయాణికులు తరచుగా ప్రమాదాల బారిన పడేవారు. పలుచోట్ల మోకాలు లోతుగా ఏర్పడ్డ గోతులను కనీస మరమ్మత్తులు చేపట్టలేకపోయారు. రోడ్డు దుస్థితిపై.. "జనం సాక్షి" పలుమార్లు ప్రత్యేక కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. అత్యంత ప్రమాదకరంగా మారిన గుంతలకు మరమ్మతులు చేపట్టేందుకు సేవా నిరతితో శుక్రవారం స్థానిక అధికార కాంగ్రెస్ నేతలు, మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు కొత్తపల్లి శారదా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డిల చొరవతో మరమ్మతులు చేపట్టారు. జహీరాబాద్ - బీదర్ రోడ్డు, గంగువార్ ప్రధాన కూడలి వద్ద వరద నీరు చేరి చిన్నపాటి చెరువుగా మారిన ప్రదేశాన్ని సైతం మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికార పార్టీ నేతలు స్పష్టం చేశారు.

